క్రీడలతో మానసిక ఉల్లాసం

క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేస్తున్న వైద్యుడు విజయ్‌కుమార్

కల్వకుర్తి రూరల్, మే 18: క్రీడలతో శారీరక మానసికోల్లాసంతో పాటుగా వారికి మంచి భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ దవాఖాన వైద్యుడు విజ య్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నతపాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ విజేందర్‌యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాలబాలికల అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అథ్లెటిక్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసు నుంచి పిల్లలకు క్రీడల్లో ప్రోత్సహించడం ద్వారావారిలో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆహ్లాదంతో పాటుగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారన్నారు. క్రీడలలో విజయం సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నారు. గెలపోట ములను సమానంగా భావిస్తూ నిత్యం క్రీడల్లో సాధన చేయడం ద్వారా మరిన్ని విజయాలను సాధించాలన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి, జాతీయస్థాయిలో తమ సత్తాను చాటాలన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్, కిడ్స్ జావలిన్ అండర్ 8, 10, 12 విభాగాలలో క్రీడాకారులను ఎంపిక చేశారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడ ల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు, సీనియర్ క్రీడాకారుడు రాజు, పీడీలు పురంచంద్, అంజయ్య, పీఈటీలు రమేశ్, ప్రశాంత్, రాజేందర్, శేఖర్, ప్రేమ్‌సాగర్, రణం, శ్రీను, డీఎంవెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో భారీ వర్షం

బిజినేపల్లి, మే 18: మండలంలోని పాలెం, మహదేవునిపేట, మంగనూర్, లట్టుపల్లి, వట్టెం, వెల్గొండ, వడ్డెమాన్ గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురిసింది. గంటపాటు భారీ వర్షం కురవడంతో రహదారులు జలమయ యాయి. కొన్నిరోజులుగా విపరీత వేడి ఎండలు, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి ప్రజలకు కాస్త ఉప శమనం లభించినట్లయింది. వర్షం కారణంగా కొన్ని గ్రామాల్లో విద్యుత్‌సర ఫరాలో అంతరాయం ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో అక్కడక్కడ ధాన్యం తడిశాయి.

పాలెంలో కురుస్తున్న వర్షం

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

అచ్చంపేట టౌన్, మే 18 : అచ్చంపేట పట్టణంలో 1972లో పదవ తరగతి, 1974లో ఇంటర్ పూర్తిచేసి నేడు ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు అన్నారు. కార్యక్రమానికి అప్పటి తెలుగు అధ్యాపకులు రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దాదాపు 54ఏండ్ల తర్వాత అందరిని కలిసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రిటైర్ మెంట్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు బీద విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నానని ఆయన తెలిపారు. అనంతరం అప్పటి జ్ఞాపకాలను జరిగిన సన్నివేషాలను నెమరు వేసు కొని ఒకరి నొకరు కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసు కొని ఆహ్లాదంగా గడిపారు. అనంతరం తెలుగు అధ్యాపకున్ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శివరా ములు, పెద్ది రమేశ్, జగతయ్య, పీవీ చారి, పరమేశ్వర్, కర్ణస్వామి, ఎండీ గౌస్, కుతుబుద్దీన్, చంద్ర శేఖర్, వాసు డేరావు, గోపాల్, కుమారస్వామి, వెంకట్‌రెడ్డి, పుల్లారెడ్డి, జాన్‌బీ, శ్యాంసుందర్, లలిత, వనజ, పద్మజ, పద్మావతి, సుమతి, కల్పన, ఇందిర, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రాణ సంకటం

- శిథిలావస్థకు చేరిన జటప్రోల్ బ్రిడ్జి
- ఇనుప చువ్వలు తేలి..

ప్రమాదభరితంగా మారిన వైనం

శిథిలావస్థకు చేరిన జటప్రోల్ బ్రిడ్జి

పెంట్లవెల్లి, మే 18: మండలంలోని జటప్రోల్ గ్రామ సమీపంలో కృష్ణానదిపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరు గతుం దోనని ప్రయా ణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టి దాదాపు 41సంత్సరాలు కావడంతో శిథిలావస్థలోచేరి ఎప్పుడు ఏ ప్రమాదం జరు గతుం దోనని వాహనదారులు నిత్యం భయాందోళనకు గుర వుతున్నారు. ఆ బ్రిడ్జిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. కొల్లాపూర్ నుంచి పెబ్బేరు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో పెద్ద పెద్ద లారీలు, ట్రక్కులు, ఆర్టీసీ బస్సులు నిత్యం రాక పోకలు సాగిస్తుంటాయి. బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారింది. పెద్ద వాహనాలు రోడ్డుపై వెళ్తుంటే ఈ బ్రిడ్జి కదలికలు ఏర్పడుతున్నాయని జటప్రోల్ గ్రామస్తులు వాపోతున్నారు. బ్రిడ్జి రోడ్డుపై సందులు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని పలుమార్లు ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు, వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేప ట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వంతెనకు రంగులు పూసిన దృశ్యం

బ్రిడ్జిపై ప్రమాదాలు ఎన్నో..

వంతెన శిథిలావస్థలో చేరడంతో గమనించని వాహనదారులు బ్రిడ్జిపై నుంచి కృష్ణానదిలో పడి తమ ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు లేక పోలేదు. రెండు సంవత్సరాల కిందట ఓ లారీ కొల్లాపూర్ నుంచి పెబ్బేరు వెళ్తుండగా వంతెనపై ఏర్పడిన గుంతలను గమనించక అదుపుతప్పి కృష్ణానదిలోకి దూసుకుపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. జటప్రోల్ వైపు బ్రిడ్జిపై మలుపు ఉంది. రహదారి ఇరువైపులా కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరగడంతో ఇరు వైపులా వచ్చే వాహనాలు కనిపిం చకపోవడంతో గతంలో ఎందరో వాహనదారులు ప్రమాదాలకు గుర య్యారు. సంబం ధిత అధికారులు వంతెనపై మరమ్మతులు చేపట్టకపోవడం విడ్డూరమని గ్రామస్తులు వాపోతున్నారు. పైగా మధ్యనే మరమ్మతు చేపడుతున్నామని ఓ కాంట్రాక్టర్ అధికారులతో చేతులు కలిపి శిథిలావస్థకు చేరిన వంతెనకు రంగులు పూసి చేతులు దులు పుకున్నారని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలి..

జటప్రోల్ బ్రిడ్జి 41సంవత్సరాల కిందట నిర్మించిన బ్రిడ్జి కావడంతో శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుం దోనని వాహనదారులు భయాందోళనకు గుర వుతున్నారు. కొల్లాపూర్‌నుంచి పెబ్బేరు ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. అధికారులు చొరవచూపి నూతన బ్రిడ్జి నిర్మాణం చేప ట్టాలి.

- కొల్లి మహానంది రెడ్డి,
గ్రామ యువకుడు, జటప్రోల్

నేడు నల్లమలకు ముఖ్యమంత్రి రాక

అమ్రాబాద్, మే 18 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత గ్రామ నియోజకవర్గం అయిన నల్లమల ప్రాంతంలో మాచారంలో సోమవారం చెంచులనుద్దేశించి ఏర్పాటుచేసిన సౌర గిరి జల వికాస పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభిం చనున్నారు. ఈ పథకం ద్వారా ఆర్‌వోఆర్ పట్టాలు కలి గిన 27మంది లబ్ధిదారులకు 50ఎకరాలకు సంబం ధిం చిన 16బోర్లను వేసి సోలార్ ద్వారా సాగునీరు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,600 కోట్లతో పోడు భూ ములు కలిగిన గిరిజన రైతులకు 2.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రానుండటంతో పోలీసులు నల్లమలలో గట్టి భద్రతా ఏర్పాటుచేశారు. ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైకాడ్ వైభవ్‌లతో కలిసి పరిశీలిం చారు.

గురుకుల కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

అచ్చంపేట రూరల్, మే 18 : ఎస్సీ గురుకుల కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో ఈనెల 20లోపు దరఖాస్తు చేసు కోవాలని అచ్చంపేట ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ అంజయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. పదోతరగ తిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు

బాలానగర్ (రాజాపూర్), మే 18: రాజాపూర్ మండల కేంద్రంలో ఓ వివాహిత అదృశ్యమైన ఘటనపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు. రాజాపూర్ గ్రామానికి చెందిన రాచమళ్ల పుష్పచెల్లెలు రావిర్యాల గ్రామానికి చెందిన సంతోష భర్త యాదయ్యతో గొడవపడి మూడు నెలలుగా అక్క పుష్ప ఇంట్లో ఉంటోంది. ఈ నెల 13న మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆమె కనిపించడం లేదు. బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ సంతోష జాడ లేదు. దీంతో పుష్ప ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

కరాటే నేర్చుకున్న విద్యార్థులతో మాస్టర్లు

లింగాల, మే 18 : ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని, సాధన లేనిది కరాటే ప్రావీణ్యం సాధ్యమని మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్ డాన్ - 6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సీనియర్ ఎగ్జామినర్, ఫౌండర్ ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్‌ఆర్ట్స్ అకాడమి రవి అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే బ్లాక్‌బెల్ట్ మాస్టర్ ముఖేశ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించి విన్యాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు కరాటే, యోగా చాలా అవసరమన్నారు. తమకు తాము రక్షించుకునేందుకు కరాటే ఎంతో ఉప యోగపడుతుందన్నారు. శరీర దారుఢ్యం మానసిక వికాసానికి తొడ్పడుతుందన్నారు. ప్రతిరోజూ సాధన చేయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరు గతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

విగ్రహానికి పూలమాలవేస్తున్న నాయకులు

కొల్లాపూర్ రూరల్, మే 18: స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, బీసీలకు కుల గణ వంటి అంశాల అమలులో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర బీసీ నాయకులు అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని నియోజకవర్గం సాధన సమితి ఆధ్వర్యంలో ఒక రోజు రిలే నిరా హార దీక్షను నియోజకవర్గ కన్వీనర్ మేకల సాయిలు యాదవ్ అధ్యక్షతన నిర్వహిం చారు. రిలే దీక్షకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు.. ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపించింది, కానీ ఇది చట్టబద్ధంగా పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదం పొంది రిజర్వేషన్లు అమలు కావాలంటే కేంద్రంపై సీఎం రేవంత్ ఒత్తిడి తెచ్చేవి ధంగా ప్రత్యేక చొరవ తీసు కోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పట్టణంలో బీసీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, జ్యోతిరావు పూలే విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లా డారు.. దేశంలో బీసీల జనాభా 56శాతం పైగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ద్వితీయ శ్రేణి పరులుగానే చూస్తూ వస్తువులాగా వాడుకుని పారేస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు టిక్కెట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకుడు పగిడాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో బీసీలదే రాజ్యాధికారం దిశగా అందరం కృషి చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో మేకల సాయిలు యాదవ్, పగిడాల శ్రీనివాసులు, కురుమయ్య, రామస్వామియాదవ్, డేగ శేఖర్ యాదవ్, గాలి యాదవ్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో వైద్యసిబ్బంది ర్యాలీ

కొవ్వొత్తులతో సంఘీభావం తెలుపుతున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

నాగర్ కర్నూల్ రూరల్, మే 18: పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలో హెచ్ఐవీ/ ఎయిడ్స్ వ్యాధితో చని పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంఘీభావం తెలుపుతూ, ప్రతి సంవత్సరం మే నెల 3వ ఆదివారం ఎయిడ్స్ ఈ స్మారక దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. ఈ మేరకు ఒక నిమిషం మౌనం పాటిం చారు. కార్యక్రమంలో దిశా క్లస్టర్ మేనేజర్ రమేశ్, డీపీఎంవో సుకుమార్ రెడ్డి, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ సురేశ్‌కుమార్, ఐసీటీసీ కౌన్సిలర్ శివ శంకర్, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ఎంఆర్ షీస్ వైఆర్‌జీకె బృందం సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా క్వార్టర్స్

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన క్వార్టర్స్

బిజినేపల్లి, మే 18: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారుల కోసం నిర్మిం చిన క్వార్టర్స్ అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయి. గత ప్రభుత్వం హయాంలో మండలస్థాయి అధికారులు స్థానికంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఆరు క్వార్టర్స్‌ను నిర్మిం చారు. కొన్ని సంవత్సరాలుగా వాటిని ఉప యోగించకపోవడంతో శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. మండల కేంద్రానికి నడిబొడ్డున ఉన్న ఈ క్వార్టర్స్‌లో ఇలాం టి సంఘటనలు జరు గతుండడంతో చుట్టుపక్కల ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. ఉన్న తాధికారులు స్పందించి క్వార్టర్స్‌ను వాడుకలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పల్లె రహదారికి పూల తోరణం

అచ్చంపేట రూరల్, మే 18 : మండలంలోని బొమ్మనపల్లి-సింగారం పల్లె రహదారికి రెండు వైపులా పూల తోరణాన్ని తలపించేలా పూసిన సుభాబుల్ వృక్షాల పువ్వులు ప్రయా ణికులు చూసిన వెంటే మోదుగ పూలు వ్వలను తల పించేలా విరగపూశాయి.. కాని మోదుగ పువ్వులు కావు ప్రకృతిపరంగా ఏర్పడిన అందాన్ని చూపరులను ఆకర్షిస్తోంది. రహదారిపై కన్యతండా, పెద్దతండా రహదారికి ఇరువైపులా ఎర్రని రంగుతో విరగపూసిన పువ్వులు రహదారి వెంట రాకపోకలు సాగిస్తున్న ప్రయా ణికులకు కనువిందు చేస్తున్నాయి. ఈ దృశ్యాన్ని 'నమస్తే తెలంగాణ 'కెమెరాలో బంధించింది.

రహదారిపై విరబూసిన సుబాబుల్ పూలు

SHRIRAM Finance — వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS06EC-5260	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
2	TS07UE-0403	MARUTI SWIFT DIESEL-P	2016

పై వాహనం తేది : 20-05-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

చెరువులోపడి వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, మే 18: చెరువులోపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపల్ పరిధిలోని నాగనూలులో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని అవురాసిపల్లికి చెందిన ప్రభాకర్(40) హైదరాబాద్‌లో మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13వ తేదీన స్వగ్రామం అవురాసిపల్లికి వచ్చాడు. తిరిగి హైదరాబాద్‌కు వెళ్లలేదు. దీంతో ఆగ్రహానికి గురైన భార్య మద్యం తాగుతూ తిరుగుతున్నావా అంటూ మందలించడంతో మనస్తాపానికి గురై నాగనూలు చెరువులోపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఆదివారం చెరువులో ప్రభాకర్ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని సందర్శించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ జనరల్ దవా ఖానకు తరలించారు. ఈ సంఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ ప్రముఖ హోండా టూ వీలర్ ఆథరైజ్డ్ షోరూం ఎలాన్ హోండా, మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కావలెను. అర్హత : ITI. డిప్లమా, ఏదైనా డిగ్రీ . అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో నేరుగా ఆఫీస్ నందు ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించగలరు. అడ్రస్ ఎలాన్ హోండా షోరూం, ఏనుగొండ. మహబూబ్ నగర్. Cell:8498078111
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసినదిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఇంట్లో దొంగతనం..

- రూ.70వేల నగదు బంగారు, వెండి ఆభరణాలు అపహరణ

కోడేరు, మే 18: ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు పడి నగదు బంగారు వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లిన ఘటన మండలంలోని శనివారం రా త్రి చోటుచేసుకున్నది. ఎస్సై గోకారి కథనం ప్రకారం వివరాలిలా.. మండలానికి చెందిన ఆదిసు గుణమ్మ మహిళ తన తండ్రి వేమయ్యతో గతకొంత కాలంగా ఇట్లో నివా సం ఉంటున్నారు. అయితే శనివారం తన సోదరుడైన భాస్కర్ ఇంటికి తండ్రితో కలిసి వెళ్లింది. రాత్రి భోజనం చేసిన తరువాత అక్కడే నిద్రించారు. ఆదివారం ఉదయం సుగుణమ్మ తండ్రితోపాటు ఇంటికి వచ్చి చూసుకోగా ఇంటికి వేసిన తాళం వేసినట్లే ఉండగా ఇంట్లోని బీరువా లో దాచుకున్న రూ. 70వేల నగ దుతోపాటు 70తులాల కాళ్ల వెండి కడియాలు, రెండున్నర తులాలు బంగారు గొలుసును బీరువా పగుల గొట్టి తీసు కెళ్లినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదుమేరకు ఎస్సై గోకారి, ఏఎస్సై ఖయ్యూం తమ సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలిం చారు. దొంగల వేలు ముద్రలను తీసుకుని కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వెల్దండ, మే 18: మండల పరి ధిలోని కొత్ర గ్రామానికి చెందిన బూత్కురి రమేశ్ (28) యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలిలా.. కొత్ర గ్రామానికి చెందిన రమేశ్ మండలంలోని బైరా పుల్‌లో తన బంధువుల ఇంటికి వెళ్లి శనివారం రాత్రి తిరిగి కొత్ర గ్రామానికి వస్తుండగా అదుపుతప్పి బైక్ బోల్తా పడడంతో రమేశ్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్యలక్ష్మి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పురుగుల మందు తాగి..

వంగూరు, మే 18: పురుగుల మందు తాగి ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని నర్సంపల్లిలో ఆదివారం చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని నర్సంపల్లికి చెందిన పార్వతమ్మ (43) గత సమస్యల కారణంగా ఆదివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగింది. అనంతరం వాంతులు చేసుకుంటుండగా పిల్లలు గమనించి చుట్టుపక్కల వారికి చెప్పడంతో వారు 108 ద్వారా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ధ్రువీకరిం చారు. తల్లిండ్రులు మృతి చెందడంతో పిల్లలు అనాథల య్యారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

వినయ్‌రావును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మర్రి

బిజినేపల్లి, మే 18: మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు వినయ్‌రావును ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన కొలుకుంటున్న ఇతని ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మర్రితోపాటు మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మహేశ్‌రావు తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన ఉప్పల వెంకటేశ్

కల్వకుర్తి, మే 18: మండలంలోని ఎంగంపల్లి మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్‌రెడ్డి భౌతిక కాయానికి ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ నివాళులర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి శనివారం సాయంత్రం గుండె పోటుతో మృతిచెందారు. శ్రీనివాస్‌రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డితో పాటు పార్టీలకు అతీతంగా నాయకులు నివాళులర్పించారు.

జిల్లాస్థాయి పోటీల్లో మొదటిస్థానం

ప్రశంసా పత్రంతో సన్మానిస్తున్న నిర్వాహకులు

అచ్చంపేట టౌన్, మే 18 : 11వ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ జిల్లా స్థాయిలో ఎంఎస్ఎన్ పాఠశాల విద్యార్థికి మొదటిస్థానంలో ఎన్నిక యాడు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన పోటీల్లో అచ్చంపేట పట్టణంలోని ఎంఎస్ఎన్ స్కూల్ విద్యార్థి శివరామకృష్ణ ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. జూన్ 1 తేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా అథ్లెటిక్స్ స్టేడియంలో 11వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాస్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో అర్హత పొందేం దుకు పోటీలను నిర్వ హిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, స్వాములు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఊర్కొండ, మే18: మండల కేంద్రానికి చెందిన కతం పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారు జామున మృతిచెందింది. విషయం తెలుసుకున్న మండలంలోని జకినాలపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు తలసాని అనిల్‌రెడ్డి బాధిత కుటుం బానికి ప్రగాఢ సాను భూతి త